# ✻ పట్టెడ ✻

◆ డి. సుబ్బారావు ◆

రత్తి ఆనందానికి మేరలేకపోయింది. ఇంత తొందరగా తనకోరిక తీరిపోతుందని కలలోనైనా అనుకోలేదు. తండ్రిని కోరడంకూడా అంత భావ్యంగాలేదు. అయితే నాన్నదగ్గర డబ్బువుండొద్దూ? ఎన్ని భూములు దున్నితేనేం, ఆపొలాల మరామత్తులికి కట్టుబడులికి శిస్తులికీ, బక్కల మేతకీ యింటికర్చులికీ సరిపోవద్దూ? కాని ఆమె కోరికను చంపుకోలేకపోయింది. స్త్రీకి పెట్టుకుంటే అందం. పురుషుడికి కట్టుకుంటే అందం. ఆరెంటినీ స్త్రీ కోరుతుంది. ఇన్నాళ్ళకి రత్తి నాన్న దానికి పట్టెడచేయించాడు. అయితేమాత్రం కొంచం సంకోచించాడు. మరి బుగత శిస్తుకివస్తే—యేంచెప్పడం, ఏంచెయ్యడం. అవతల బుగత-యివతలకూతురు. కడుపారకన్న కూతురు మాట కాదనలేకపోయేడు. పుట్టినదగ్గరనుంచి తన కూతురికి ముక్కుపుల్ల అయినా చేయించాడా? తిండి పెడ్తున్నాడు. బట్టయిస్తున్నాడు. కన్నందుకు యీపాటి చెయ్యడం గొప్పపనా? రేపోమాపో పెళ్లి కావలసినపిల్ల, బోడిమెడతో వుంటే బాగుంటుందా? అందుకే తెగించాడు. పదుకాసులుకొని పట్టెడ చేయించాడు. అంతగా బుగతకి శిస్తుకివస్తే అప్పో సప్పోచేసి తీర్చివేయవచ్చునని మనస్సుని దిట్టపరుచుకున్నాడు.

రత్తికి ఆరోజు పండుగ. పట్టెడను పదిసార్లు తీసింది. పదేపదే పెట్టుకుంది. పక్కింటి గౌరిదగ్గరకు పరిగెత్తివెళ్లింది. పరీక్షించి చూడమంది పట్టెడను. "మయిలచేతులలో ముట్టుకోకు. కాంతి తగ్గిపోతుంది. చెయ్యికడుక్కొని తుడుచుకొని. మరీచూడుమీ" అంటూ హెచ్చరించింది. ఎంతకైనా నువ్వు అదృష్టవంతురాలివి. ఒక్కగాని ఒక్కకూతురివి. ఏ ముద్దులైనా నీకు చెల్లుతాయి" అని అంటే "అవునుకదా" అని గర్వపడింది.

మరి యివాళ నాకు భోజనము పెట్టవేమిటి? అని తండ్రి కేకలెయ్యడంతోనే యింటికి వెళ్లింది.

* * *

అనుకున్నట్టే బుగత శిస్తుకి వచ్చాడు. అతణ్ణి చూడగానే పెద్దపులిని చూసినంత భయమేసింది రామయ్యకి. రామయ్యని చూడగానే బుగత "యేమోయి రావయ్యా వచ్చాను" అన్నాడు. పిలిచినట్టు దయచేసారు "అని మనస్సులో అనుకొని" చిత్తం. దండాలు అంటూ పైకి ఆనందాన్ని కనపరిచేడు. ఎక్కువగోజులు యిక్కడ వుండడానికి వీలులేదు, అందుచేత...అని బుగత అనకుండానే రామయ్య "సాహుకారి సెనక్కాయలు తీసికెళ్ళి యింకా సొమ్ము యివ్వలేదండీ యిచ్చిగానే—అని పూర్తి చేసేడు. కళ్లెదుట అబద్ధాలు యెందుకోయి. నీదగ్గర సెనక్కాయలు తీసికెళ్లిన కన్నయ్యసెట్టి నెల పొద్దాయి సొమ్ము యిచ్చేసేనని, త్రోవలోకనబడి చెప్పేడే! అంటూ ఆశ్చర్యాన్ని ఆగ్రహాన్ని, అభినయించ మొదలుపెట్టాడు బుగత. మరి తప్పించుకుందికి మార్గంలేదుకదా అనీ "ఒక్కపూట ఆగండి" అని అప్పటికి బయిటపడ్డాడు రామయ్య.

బుగతకి కోపంవచ్చింది. వచ్చినందుకు తనకు గౌరవమైనా—గౌరవమెందుకు? సదుపాయమైనా చేయకుండా నిర్లక్ష్యంగా వెళ్ళిపోయాడు అని అనుకున్నాడు. "రాములూ" అంటూ బంట్రోతుని పిలువగా, వాడువచ్చేడు. మన్ని యిక్కడ యిలా యేడవమన్నాడా? పాలు యేమైనా తగలేస్తాడో లేదో కనుక్కోనిరా! అని పంపాడు. రాములు పరిగెత్తి వెళ్లి గొంతెత్తి పిలిచేడు రామయ్యా! అని. "లేరు" ఎదో పనివుంటే మరిపిల్లి వెళ్ళారు అంది రత్తి గుడిసగుమ్మంలోంచి. 'ఎవరిదీ కిన్నెరకంఠం?' అనుకుంటూ తేరపారిచూచి. "వాడికూతురువేంటి? నువ్వు అడిగి, బుగతసంగతి, తనచరిత్ర గర్వంగా అడగకపోయినా

చెప్పేసేడు.'' అన్నీచెప్పీ వెళ్ళేడు. నేనే ఆలస్యం చేసాను, అంటూ రత్తి పాలచెంబు పట్టుకు బయలు దేరింది. అప్పుడే మరిపిల్లినించి మరలివచ్చిన రామయ్య, ముందు పాలచెంబుతో రత్తివెనక రాములు నడవడం చూచి మురిసిపోయాడు. మీ కులమేంటి? అని ఆత్ర తగా అడిగేడు. "గొల్లలం'' అంటూ అతి విన యంగా రాములు సమాధానము చెప్పేడు. కులానికి తగవేలే. ఈడుజోడు బాగుంది పెండ్లిచేస్తే...అను కున్నాడు. "ఈ బుగతని యెలా సాగనంపడం? అని ఆలోచించకుండా యీ పెండ్లిమాటలు బాగు న్నాయి. అని ఆ ఆలోచనని అంతటితో అపేసేడు.

* * *

వేళకి కరణంలేకపోవడం అతని కలతని మరింత యెక్కువచేసింది. ఎంతవడ్డీ పుచ్చుకున్నా అవస రాన్కి పనికివస్తాడు అని అనుకున్నాడు. బుగత తనవైపు రావడంవల్ల అంతవరకు అతనికున్న బెంగ యింకా యెక్కువైంది. ఇదంతాచూస్తూన్న రత్తి తనతండ్రి విచారానికి తనపట్టిడే కారణమని తెలు సుకుంది. అబద్ధాలు ఆడి, ఆడి లాభంలేదనుకొని వున్న నిజాన్ని వూదేసేడు. ప్రక్కనేవున్న రత్తి మెడలోవున్న కొత్తపట్టిడని ఆకర్షించింది బుగత మనస్సు.'' అదితాకట్టు...అనకుండానే రామయ్య దీనంగాచూసేడు భుగతముఖంవైపు. అందాకా నాదగ్గరవుండనీ శిస్తుయివ్వగానే యిచ్చేస్తానులే అంటే బుగత దురుద్దేశము అర్థమైంది రామయ్యకి. కాని యేం చెయ్యగలడు? పోనీండి! కొన్నిరోజులు పోయేక యిచ్చేస్తాడు. ఈసారి వూరుకోండి. అని రాములు అందామంటే "నోర్మయ్యి అని అన్నట్టు,


# హాలీవుడ్ తారలు

నిత్యమూ సౌందర్యాన్ని సౌష్టవాన్ని ఆరాధిస్తారు—పూజిస్తారు

## తార

కావాలనే కోరిక నీకూ వుంది. కాని నీ ఋతుసంబంధమైన రుగ్మతలు నీకు నిత్యాటంకాలై నీ సౌందర్యాన్ని, సౌష్టవాన్ని నశింపజేస్తున్నాయి. లోధ్ర నీ యీ ఋతుసంబంధమైన రుగ్మతలను పోగొట్టి సౌందర్యాన్ని సౌష్టవాన్ని నీకు లభింపజేయగలదు. ఇవిపొందిన నీవు తారల్లో తారవుకాగలవు.

సౌందర్యానికి — సౌష్టవానికి

## లోధ్ర

అన్ని షాపులలోను దొరుకును.

కేసరికుటీరం లిమిటెడ్ :: రాయపేట :: మదరాసు

తెలుగుజిల్లాలకు నైజాముకు ఏజెంట్లు:

శీతారాం జనరల్ స్టోర్సు — బెజవాడ

అతని వుద్యోగం, అడ్డువచ్చింది. యజమానికి వ్యతిరేకంగా మాట్లాడితే, అతనికావుద్యోగము వుంటుందా? పాపం రత్తివైపు జాలిగాచూసేడు. ఆమెకు యెంతో అందంకూర్చిన ఆపట్టీడని అపహరించడానికి యెత్తు వేసాడుకదా! అనిమాత్రం యజమానిమీద కోపంవచ్చింది. అప్పుడు యేం చెయ్యాలో తోచకపోవటంవల్ల బుగత పట్టీడేకావాలని పట్టుపట్టడంవల్ల రామయ్య యేచేతులతో రత్తి మెడకు ఆవస్తువును అలంకరించాడో ఆచేతులతో దానినితీసి బుగతచేతులలో పడేసేడు. సంతోషంతో బుగత యింటిదారిపట్టాడు. విషాదంతో రాములు రత్తి యేడుపుముఖంవైపు చూస్తూ యజమానిని అనుసరించాడు. రామయ్యకూతుర్ని ఓదారుస్తూ యింటిలోకి పోయాడు.

* * *

శిస్తుయిచ్చినా పట్టీడ తిరిగి యివ్వడానికి యిష్టం లేదు బుగతకి. ఆ ఆలోచనతో రాత్రంతా నిద్రే పోలేదు. పొద్దునేలేచేడు. ఎందుకు పెట్టెతీసేడో రాములూ! అంటూ గాభరగా పిలిచేడు. "పట్టీడ లేదురా అంటూ అదోవిధంగా అన్నాడు. బాగా వెదకండీ! ఎక్కడికిపోతుంది అంటూ రాములు సలహాచెప్తున్నాడు. యజమానికి! ఇంకెందుకు యిదంతా ఆరామయ్యపనే. అడగ్గానే అతివినయంగా అడిగింది యిచ్చేసి ఆతరువాత అది అపహరిస్తే అడగడానికి అవకాశములేదని, అడిగేవారుండరనీ, అనుకున్నాడు ఆమాయకుడు! అంటూ గంభీరంగా అన్నాడు బుగత. అయినా పనిపట్టిస్తానులే అంటూ గొప్పగా చెప్పేడు.

వెంటనే పోలీసులికి కబురుపంపాడు. రామయ్యని వారు తీసుకుపోయే సమయంలో, రామయ్య తను అప్పుడు ఆలోచించిన సంగతిని రాములికి తెలియచేసేడు. రాములు కోరిందేఅది. ఆనందంతో అంగీకరించేడు. రత్తికి యేడ్వాలో నవ్వాలో తెలిసింది కాదు. తన సుఖదుఃఖాలకు ఒక భాగస్వామి భాగ్యవశమున లభించేడుకదా! అని ధైర్యపడింది.

* * *

ఆవేళ కోర్టులో తీర్పుచెప్పబడుతుంది. రామయ్యకి యెప్పుడూ కోర్టులికి తిరగడం, బోనెక్కి మాట్లాడ్డం అలవాటులేదు. అందులోను తీరని అవమానాన్ని, అపనిందని, యెదుర్కోవలసివచ్చింది. కోర్టుబంట్రోతు మూడుసార్లు పిలిచినవెంటనే. పోలీసులమధ్య బోనులో నిలబడ్డాడు రత్తివైపుచూస్తూ రామయ్య. బుగత ప్లీడర్ని హెచ్చరిస్తున్నాడు. రామయ్యవైపు సాక్షులు లేకపోవడంవల్ల మరీ నిశ్చింతగా, నిర్విచారంగా, నిర్వ్యాచిగా, నిస్సహాయుడైన రామయ్యవైపు చూస్తున్నాడు బుగత. "ప్రతివాదులకు సాక్షులు యెవరూ లేకపోవటంవల్ల, వాదియొక్క సమాధానము, సంతృప్తికరంగా యుంటంవల్ల—అని తీర్పు చెప్పబోతూవుండగా "ఒక్కమనవి" అని గట్టిగా కేక వినబడింది.

అందరూ చూసేరు అటువైపు. ఆత్రుతగా అణుకువతో, అలసటతో, చేతిలో అందమైన పట్టీడతో రాములు ప్రవేశించేడు. రత్తి, రామయ్య, రాములువైపు, ఆశ్చర్యంతో, ఆనందంతో చూసేరు. "రామయ్య యింటిలో దొరికిందా? అంటూ కనుసైగచేసేడు


కథాంజలి

అన్ని హిగ్గిన్‌బాథమ్సు బుక్ స్టాల్సులోను దొరకును. వెల-0-2-0

బుగత రాములుకి. గడ్డికుప్పదగ్గర గాదిక్రింద, గాజు బరిణిలో మీరు దాచినదే ఈపట్టెడ అని నిర్భయంగా నిష్కల్మషహృదయంతో, వున్ననిజాన్ని చాటేడు. న్యాయాధికారి చిరునవ్వుతో బుగతవైపు చూసేడు. బుగత, అవమానంతో, ఆగ్రహంతో, అసూయతో, అధోలోకంలోకి అణిచివేసుకొన్నాడు తలని. రత్తీరామయ్యలు, రాములు పరోపకారబుద్ధిని పలువిధాల పొగిడారు. బుగతగారి బుడిబుడి దుఃఖానికి, న్యాయాధికారి జాలిచూపుతో రెండువందల యేభై రూపాయల జరిమానాతో వదిలేడు.

* * *

ఇతరులకి వుపకారం చేసినందుకు వుద్యోగం వూడిందిరాములికి. సాగుచేసే భూమిని తనని అవమానాల పాలుచేసేరనే సాకుతో యింకోరైతుకి అమ్మేడు బుగత.

అదృష్టవశాన్ని రెయిల్వే డిపార్టుమెంటులో వుద్యోగం దొరికింది రాములికి గేట్ ఫ్యూనుగా. రత్తి రాములు, రామయ్య సుఖంగావున్నారు. అనాడే, యేవూరో వెళ్తూన్న బుగత రెయిలుపెట్టెలోని కిటికీలోంచి ముగ్గుర్ని చూసేడు. రత్తి, మెడలోంచి, మిలామిలా మెరిసిపోతూన్న పట్టెడ బుగతని వెక్కిరించింది. కిటికీతలుపును మూసేడు బుగత. గేటుమూసేడు రాములు యింటిలోకి పోయాడు. రామయ్య, "యింకొ ఒకగంట పడుకో పొద్దున్ననుంచి పనిచేస్తున్నావు" అని గదితలుపుమూసాడు. చుట్టకాల్చుకుంటున్నాడు రామయ్య సుఖంగా. ఒకనాడు నేను షికారు రైల్వే గేటు దగ్గరికి వెడుతోంటే, యీకథ చెప్తున్నాడు. నేను ప్రక్కనుంచి విని అంతా పైకి వెల్లడిచేసేను. రామయ్య క్షమిస్తాడు లెండి. మీరు మాత్రం... సెలవు.

వైద్యరత్న.
పండిత.డి.గోపాలాచార్యులవారి.
జీవామృతము
కండపుష్టికి,
వీర్యవృద్ధికి,
జవసత్వములకు
ప్రసిద్ధిగాంచిన
వాజీకర రసాయనము.
ఆయుర్వేదాశ్రమము., మద్రాసు.